ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.08.05.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పార్లమెంటులో ఈ రోజు అఖిల పక్ష సమావేశం జరుగుతోంది.
2. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు.
3. ఇరాన్ విదేశాంగ మంత్రి డాక్టర్ అబ్బాస్ అరఘ్చి రెండు రోజుల భారత పర్యటన కోసం న్యూఢిల్లీకి చేరుకున్నారు.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈ రోజు ధర్మశాలలో పంజాబ్ కింగ్స్ జట్టు, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో తలపడనుంది.

-------------------------

**GOVT ALL PARTY MEETING**

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పార్లమెంటులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ప్రభుత్వం సిందూర్ ఆపరేషన్ గురించి వివరిస్తోంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, బిజెపి అధ్యక్షుడు జె పి నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్, టిఎంసి నాయకుడు సుదీప్ బందోపాధ్యాయ, డిఎంకె నాయకుడు టి ఆర్ బాలు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, జెడి (యు) నాయకుడు సంజయ్ ఝా, ఎన్‌సిపి (ఎస్పీ) నాయకుడు సుప్రియా సులే, శివసేన నాయకుడు శ్రీకాంత్ షిండే తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పార్టీలకు అతీతంగా నాయకులు ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఉగ్రవాదులపై సాయుధ దళాల చర్య గర్వ పడేలా ఉందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తరువాత ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా ప్రతిపక్షం మద్దతు ఇచ్చిన సంగతి తెలిసిందే...

---------------------------------

**Lt Gen Rajeev Chopra**

జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి నిన్న రాత్రి పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పులకు భారత సైన్యం సమర్థవంతంగా ప్రతిస్పందించింది. జమ్మూ కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోని కుప్వారా, బారాముల్లా, ఊరి, అఖ్నూర్ ప్రాంతాల వద్ద నియంత్రణ రేఖ వెంబడి - పాకిస్తాన్ సైన్యం ఎటువంటి కవ్వింపు లేకుండా చిన్న ఆయుధాలతో కాల్పులు జరిపిందని, భారత సైన్యం వెంటనే ఆ కాల్పులను తిప్పి కొట్టిందని రక్షణ వర్గాలు తెలిపాయి. పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదానికి భారత దళాలు తగిన సమాధానం ఇచ్చాయని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ చోప్రా చెప్పారు.

**------------ బైట్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ చోప్రా ---------**

---------------------------------

**NEW EVE SHAH - CM'S MEETING**

సామాజిక మాధ్యమ వేదికల ద్వారా విద్రోహ శక్తులు చేసే జాతి వ్యతిరేక ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా - పాకిస్తాన్, నేపాల్ సరిహద్దు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లను కోరారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన భద్రత సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ అమిత్ షా .. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని కోరారు. సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవాలని, అదేవిధంగా సున్నిత ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని, ప్రజల్లో అభద్రత భావం పెరగకుండా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని

సూచించారు. స్థానిక పరిపాలన సిబ్బంది, సైన్యము ప్యారా మిలటరీ బలగాల మధ్య సమన్వయాన్ని పెంచాలని చెప్పారు.

---------------------------------

## NSA-PM MEET

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులు చేసిన ఒక రోజు తర్వాత ఈ సమావేశం జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై తీసుకున్న చర్యలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక మంది భద్రతా సలహాదారులను నిన్న దోవల్ సంప్రదించారు. పరిస్థితిని మరింత తీవ్రతరం చేసే ఉద్దేశ్యం భారత్ కు లేదని, కానీ పాకిస్తాన్ తీవ్రతరం చేయాలని నిర్ణయించుకుంటే మాత్రం ప్రతీకారం తీర్చుకోవడానికి దృఢ నిశ్చయంతో ఉందని చెప్పారు.

---------------------------------

## BREAK

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------

## REV. IRAN FM VISIT

ఇరాన్ విదేశాంగ మంత్రి డాక్టర్ అబ్బాస్ అరఘ్చి రెండు రోజుల భారత పర్యటన నిమిత్తం న్యూఢిల్లీకి వచ్చారు. భారత్, ఇరాన్ మధ్య జరిగే 20వ జాయింట్ కమిషన్ సమావేశానికి డాక్టర్ అరఘ్చి సహ అధ్యక్షత వహిస్తారు. ఇరు దేశాల మధ్య స్నేహ ఒప్పందం 75వ వార్షికోత్సవం సందర్భంగా ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించడానికి ఇది ఒక అవకాశం అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ సామాజిక మాధ్యమ పోస్టు లో పేర్కొన్నారు. గత సంవత్సరం ఆగస్టులో ఇరాన్ విదేశాంగ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత డాక్టర్ అరఘ్చి భారత్ లో పర్యటించడం ఇదే మొదటిసారి. రెండు దేశాల మధ్య

పరస్పర ఆసక్తి ఉన్న అంశాలు, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే మార్గాలను ఈ సమావేశంలో సమీక్షిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

----------------------------------

## PAKISTAN-BLAST

బలూచిస్తాన్‌లో జరిగిన రెండు వేర్వేరు దాడుల్లో 14 మంది పాకిస్తానీ సైనిక సిబ్బంది మరణించారు. ఇది అక్కడి తిరుగుబాటు తీవ్రతను చాటుతుంది. మొదటి సంఘటన బోలాన్ జిల్లా మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో సైనిక కాన్వాయ్ పై రిమోట్ కంట్రోల్డ్ IEDతో దాడి జరిగింది. ఈ పేలుడులో ఇద్దరు స్పెషల్ ఆపరేషన్స్ కమాండర్లు సహా 12 మంది సైనికులు మరణించినట్లు సమాచారం. రెండో సంఘటన కెచ్ జిల్లాలోని కులాగ్ టిగ్రాన్ ప్రాంతంలో జరిగింది. ఈ రెండు దాడులకు బాధ్యత వహిస్తూ BLA ప్రతినిధి జీయంద్ బలూచ్ ప్రకటన విడుదల చేశారు.

----------------------------------

## FACT CHECK – PAKISTAN

అమృత్‌సర్‌లోని సైనిక స్థావరంపై దాడులు జరిగాయని దుష్ప్రచారం చేస్తూ పాకిస్తాన్‌కు చెందిన హ్యాండిల్స్ పాత వీడియోలను షేర్ చేస్తున్నాయని ప్రభుత్వం తెలిపింది. షేర్ చేస్తున్న వీడియో 2024 నాటి కార్చిచ్చుకు సంబంధించినదని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ యూనిట్ తెలిపింది. తప్పుడు వీడియోలను షేర్ చేయవద్దని ఖచ్చితమైన సమాచారం కోసం ప్రభుత్వం నుండి వెలువడిన అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని కోరింది.

----------------------------------

## MORN. LADAKH- TOURISTS-FREE ACCOMMODATION

సిందూర్ ఆపరేషన్ తర్వాత లడఖ్‌లోని లేహ్ విమానాశ్రయం మూసివేసిన కారణంగా విమానాలు రద్దు చేయడంతోన సాధారణ పర్యాటకులకు ఉచిత వసతిని అందిస్తున్నారు. హోటళ్ళు లేదా అతిథి గృహాల నుండి చెక్ అవుట్ చేసి లేహ్‌లో చిక్కుకున్న పర్యాటకులు ఆతిథ్య పరిశ్రమ నుండి ఈ ఉపశమనాన్ని పొందవచ్చు.

---------------------------------

## IMD- WEATHER

రానున్న 4, 5 రోజుల్లో దేశంలోని తూర్పు, పశ్చిమ, మధ్య, ఈశాన్య ప్రాంతాలలో తేలికపాటి నుండి ఒక మాదిరి వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 11 వరకు మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్‌లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గుజరాత్‌లో ఈరోజు భారీ వర్షాలు, ఉత్తరాఖండ్‌లో వడగళ్ల వానలు కురుసే అవకాశం ఉందని వాతావరణ శఖ తెలియజేసింది. రానున్న 5 రోజుల్లో ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, గంగా తీర పశ్చిమ బెంగాల్, ఒడిశా, బీహార్, జార్ఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వేడి గాలులు వీచే అకాశం ఉందని IMD తెలిపింది. ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కేరళ, మాహేలలో ఈరోజు వేడి, తేమతో కూడిన వాతావరణం ఉండే అవకాశం ఉందని తెలిపింది.

---------------------------------

## NT. IPL-CRICKET

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈ రోజు ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ జట్టు, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో తలపడుతుంది. కాగా గత రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును 2 వికెట్ల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ - నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. చెన్నై సూపర్ కింగ్స్ 19.4 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేధించింది.

---------------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు ప్రసారమయ్యే జాతీయ వార్తల్లో కలుద్దాం.

---------------------

**GAURAV** **DP-II**

**08.05.2025**

**PAKISTAN-BLAST**

At least 14 Pakistani army personnel were killed in two separate attacks in Balochistan, underscoring the intensifying insurgency in the troubled province. In the first incident, a remote-controlled IED attack targeted a military convoy in the Shorkand area of Mach, Bolan district. The powerful explosion reportedly killed all 12 soldiers aboard, including two Special Operations Commanders. In another incident, which occurred in the Kulag Tigran area of Kech district later the same day, a similar attack took place. BLA spokesperson Jeeyand Baloch issued a statement taking responsibility for both attacks and lambasted the Pakistani army, labelling it a mercenary force. The latest strikes underscore the persistent and deep-rooted conflict in Balochistan, where separatist groups have long accused the Pakistani state of marginalisation, economic exploitation, and systemic human rights violations.

**MAYUR/NET/IANS/1017 HRS**

**GAURAV** **DP-I**

**08.05.2025**

**FACT CHECK - PAKISTAN**

Government has said that the Pakistan-based handles are spreading old videos falsely alleging strikes on a military base in Amritsar. According to the Fact Check Unit of Press Information Bureau, the video being shared is from a wildfire from 2024. It has asked citizens to avoid sharing unverified information and rely only on official sources from the government for accurate information.

**<><>DIPENDRA/1018 HRS**

The Indian Army effectively responded to firing by Pakistan military along Line of Control in Jammu and Kashmir last night. Defence sources said, the Pakistan Army resorted to unprovoked small-arms fire across the Line of Control opposite the Kupwara, Baramulla, Uri, and Akhnoor areas of the Union Territory of Jammu and Kashmir and the Indian Army responded

promptly and proportionately.

**<><><>**

Talking to Akashvani News, Lt Gen Rajeev Chopra has said that Indian Forces have given a befitting reply to Pakistan-sponsored terrorism.

**[S/B-LT.GEN RAJEEV CHOPRA-45 SECS]**

**<><><>**

Union Home Minister Amit Shah has asked the Lieutenant Governors and Chief Ministers of border states adjoining Pakistan and Nepal to keep strict vigil on anti-national propaganda by unwanted elements in social and other media platforms. Mr Shah, while chairing a security review meeting in New Delhi, also directed them to take prompt action in coordination with state governments and central agencies.

**<><><>**

In Ladakh, the stranded tourists, whose outbound flights have been cancelled due to closure of Leh airport following Operation Sindoor, are being offered free accommodation during their unplanned stay in the region. Tourists who have checked out from the hotels or guest houses and are stranded in Leh can avail this relief gesture from the hospitality industry.

**<><><>**

In IPL T20 Cricket, Punjab Kings will face Delhi Capitals at Himachal Pradesh Cricket Association Stadium in Dharamsala this evening.

**PARAS::DIVYA MP-I 08.05.2025**

**IMD- WEATHER**

The India Meteorological Department (IMD) has forecast light to moderate rainfall over East, West, Central and Northeast regions of the country during the next 4-5 days. IMD said, light to moderate rainfall is expected in Maharashtra, Gujarat, Madhya Pradesh, Vidarbha, Chhattisgarh till 11th May.

The weather agency also forecast heavy rainfall in Gujarat, and hailstorm over Uttarakhand today.

IMD said that heat wave conditions are very likely in some parts of Sub-Himalayan West Bengal, Sikkim, Gangetic West Bengal, Odisha, Bihar and Jharkhand during the next 5 days. However, hot and humid weather is likely to prevail over Odisha, Tamil Nadu, Puducherry, Karaikal, Kerala and

Mahe today. Meanwhile, some parts of the National Capital witnessed light rainfall last evening.

**<><>RAHISUDDIEN/0714**

**PARAS::DIVYA MP-I 08.05.2025**

**REV. IRAN FM VISIT**

**Foreign Affairs Minister of Iran, Dr. Abbas Araghchi, has arrived in New Delhi on a two day visit to India. Sharing a social media post, spokesperson of External Affairs Ministry, Randhir Jaiswal, welcomed Dr. Araghchi for the India-Iran Joint Commission Meeting. Mr. Jaiswal said, it is an opportunity to review and enhance bilateral cooperation on the 75th Anniversary of the India-Iran Friendship Treaty.**

Dr. Araghchi will co-chair the 20th Joint Commission Meeting between India and Iran. This is Dr. Araghchi's first visit to India since assuming office as Minister of Foreign Affairs of Iran in August last year.

External Affairs Ministry said the Joint Commission Meeting is being held on the occasion of the 75th anniversary of the signing of the India-Iran Friendship Treaty. Issues of mutual interest between the two countries and the way forward in strengthening bilateral relations will be reviewed in the Meeting.

**<><>RAHISUDDIEN/0812**

**GAURAV DP-I**
**08.05.2025**

**DAY. GOVT ALL PARTY MEETING**

The all party meeting convened by the Government in the wake of Operation Sindoor is underway at Parliament. During the meeting, the leaders of different political parties are being briefed by the government on the Operation. Defence Minister Rajnath Singh, Home Minister Amit Shah, External Affairs Dr S Jaishankar, Leader of the House in Rajya Sabha and BJP president J P Nadda, Leader of Opposition in Rajya Sabha and Congress president Mallikarjun Kharge, Leader of Opposition in Lok Sabha Rahul Gandhi, Samajwadi party leader Ram Gopal Yadav, TMC leader Sudip Bandyopadhyay, DMK leader T R Baalu, LJP leader and Union Minister

Chirag Paswan, JD(U) leader Sanjay Jha, NCP(SP) leader Supriya Sule, Shiv Sena leader Shrikant Shinde are attending the meeting among others.

Leaders cutting across party lines have lauded Operation Sindoor and expressed pride at Armed Forces' action against terrorists. Opposition had earlier extended its support for any action that the government takes in the aftermath of Pahalgam terror attack.

**<><>DIPENDRA/PHONE/ANUPAM/1133 HRS**

**GAURAV** **DP-I**

**08.05.2025**

**NSA-PM MEET**

National Security Advisor Ajit Doval today met Prime Minister Narendra Modi at his residence in New Delhi. The meeting came a day after India striked at terror sites in Pakistan and Pakistan occupied Jammu and Kashmir. Yesterday, Mr Doval had reached out to his several counterparts across the globe on actions taken against terrorist infrasturcture in retaliation to Pahalgam Terror Attack. He had asserted that India has no intent to escalate the situation but it is well prepared to retaliate resolutely if Pakistan decided to escalate.

**<><>DIWAKER/ANUPAM/1147 HRS**